## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 8 సోమవారం, ఏప్రిల్ 8, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల : 2


## బీఆర్ఎస్‌కు మరో షాక్.. కాంగ్రెస్‌లో చేరిన సిట్టింగ్ ఎమ్మెల్యే



హైదరాబాద్ : ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. సీఎం రేవంత్ సమక్షంలో వెంకట్రావ్ హస్తం పార్టీలో చేరారు. కాగా, తెల్లం వెంకట్రావ్ కొద్దిరోజులుగా కాంగ్రెస్ నేతలతో టచ్‌లో ఉన్న విషయం తెలిసిందే. కాగా, రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ నేడు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో, ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యే సెగ్మెంట్లలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయ్యింది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి సమక్షంలో వెంకట్రావ్ హస్తం పార్టీలో చేరారు. ఇదిలా ఉండగా.. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన వెంటనే వెంకట్రావ్ సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌ను కలిశారు. దీంతో, అప్పటి నుంచే ఆయన కాంగ్రెస్‌లో చేరుతున్నారనే చర్చ నడిచింది. ఇక, గత కొన్ని రోజుల క్రితమే మంత్రి తుమ్మల నాగేశ్వర్?రావు ఆధ్వర్యంలో జరిగిన మహబూబాబాద్? పార్లమెంట్? నియోజకవర్గ కాంగ్రెస్? ముఖ్య నేతల సమావేశంలో ఎమ్మెల్యే తెల్లం కూడా ప్రత్యక్షమయ్యారు. బీఆర్ఎస్ ?ఎమ్మెల్యేగా ఉండి, కాంగ్రెస్ మీటింగ్‌లో పాల్గొనడం, గెలుపు వ్యూహాలపై చర్చించడం గమనార్హం. మరోవైపు.. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో కాంగ్రెస్? పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభా వేదికపైన కూడా ఆయన కూర్చున్నారు. అయితే, ఇటీవలి కాలంలో తెలంగాణలో రాజకీయం రసవత్తరంగా మారిన విషయం తెలిసిందే. ఎన్నికల నేపథ్యంలో పలు పార్టీల నేతలు ఇతర పార్టీల్లోకి జంప్ చేస్తున్నారు. ఇక, పార్టీ చేరిన వెంటనే వారికి టికెట్ కూడా రావడం విశేషం. దీంతో, మొదటి నుంచి పార్టీలో ఉన్న వారు హైకమాండ్‌పై సీరియస్ అవుతున్నారు. తమకు కాకుండా ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని టికెట్ ఇవ్వడమేంటని ప్రశ్నిస్తున్నారు.

## కాంగ్రెస్ చెప్పేదొకటి.. చేసేది మరొకటి




### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్: పార్టీ మారే నేతలు వెంటనే తమ పదవులు కోల్పోయేలా చట్టం తెస్తామని కాంగ్రెస్ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ చెప్పేదొకటి, చేసేది మరొకటి ఉంటుందని సామాజికమాధ్యమ వేదిక 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను ప్రస్తావిస్తూ.. రాహుల్ గాంధీపై కేటీఆర్ సెటైర్లు వేశారు. 'దేశంలో ఇతర పార్టీల నుంచి నాయకులను చేర్చుకోవడం ప్రారంభించిందే కాంగ్రెస్ పార్టీ. అయితే తను ప్రారంభించిన 'ఆయా రాం%--% గయా రాం సంస్కృతి'పై ఇప్పటికైనా కాంగ్రెస్ విధానం మార్చుకోవడం మంచిదే. కానీ ఇచ్చిన హామీలకు పూర్తి వ్యతిరేకంగా కాంగ్రెస్ విధానాలు ఉంటాయి. ఇతర పార్టీల నుంచి నేతలను తమ పార్టీలో చేర్చుకోబోమని ఒకవైపు చెప్తూనే, తెలంగాణలో మాత్రం బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యేలకు ఎంపీ టికెట్లు ఇచ్చింది. మరో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే రాజీనామా చేయకున్నా పార్టీలో చేర్చుకుంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై రాహుల్ గాంధీకి నిబద్ధత ఉంటే ఈ అంశంపై మాట్లాడాలి'అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించడం ద్వారా తాము అబద్ధాలు చెప్పమని రాహుల్ దేశం ఎదుట నిరూపించుకోవాలని కేటీఆర్ హితవు పలికారు.

## కంటోన్మెంట్ ఉప ఎన్నిక: బీఆర్ఎస్ టికెట్ మళ్లీ ఆ ఫ్యామిలీకే..?



హైదరాబాద్: కంటోన్మెంట్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి పేరు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఆదివారం(ఏప్రిల్ 7) ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ సమావేశమై కంటోన్మెంట్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపికపై కసరత్తు చేశారు. ఈ సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్య నేత హరీశ్‌రావు, మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో దివంగత ఎమ్మెల్యే సాయన్న కుటుంబానికే బీఆర్ఎస్ టికెట్ మళ్లీ దక్కడం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఇటీవల సాయన్న కూతురు సిట్టింగ్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదం మృతి చెందడంతో ఈ సీటు ఖాళీ అయి ఉప ఎన్నిక వచ్చింది. ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ తరపున లాస్యనందిత సోదరి నివేదితను బరిలోకి దింపాలని కేసీఆర్ నిర్ణయించినట్లు సమాచారం. అయితే అభ్యర్థిని అధికారికంగా మంగళవారం ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. కాగా, గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ టికెట్ ఆశించిన బీఆర్ఎస్ నేతలు పలువురు ఈ ఉప ఎన్నికలోనూ టికెట్ కోసం పార్టీని అభ్యర్థించినట్లు తెలుస్తోంది. వీరందరి అభ్యర్థిత్వంపై చర్చించిన తర్వాత టికెట్ సాయన్న కుటుంబానికే ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించినట్లు చెబుతున్నారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన గణేష్ ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరగా పార్టీ ఆయనను ఇప్పటికే అభ్యర్థిగా ప్రకటించిన విషయం తెలిసిందే.




## తెలంగాణకు నాలుగు రోజుల వర్ష సూచన!

హైదరాబాద్: తెలంగాణలో ఎండలు దంచికోడుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 41 నుంచి 43 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలుస్తోంది. ఈరోజు(ఆదివారం) రేపు(సోమవారం) రెండు రోజుల పాటు రాష్టానికి తీవ్రమైన ఎండలతో పాటు వడగాల్పుల హెచ్చరికలను ఐఎండీ జారీచేసింది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు ప్రజలు బయటకు రావద్దని ఐఎండీ హెచ్చరించింది. ఇక.. వడగాల్పుల తీవ్రత అధికంగా ఉండటంతో ఈరోజు పలు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వనపర్తి, జోగులంబ గద్వాల జిల్లాలకు వడగాల్పుల నేపథ్యంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది ఐఎండీ. రేపు (సోమవారం) రాష్ట్రంలో వనపర్తి జోగులాంబ గద్వాల జిల్లాలో అక్కడక్కడ వడగాల్పులు విచే అవకాశం ఉండడంతో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మరోవైపు.. ఈరోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో భిన్న పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికే తీవ్రమైన ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు కాస్త ఉపశమనం లభించనున్నట్లు తెలుస్తోంది. ఈరోజు(ఆదివారం) నుంచి రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజులు రాష్ట్రానికి వర్ష సూచన ఉన్నట్లు ఐఎండీ పేర్కొంది. ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. ఈరోజు ఈదురు గాలులతో కూడిన వర్షం పలు జిలాల్లో కురిసే అవకాశం ఉంది, ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, జగిత్యాల, కామారెడ్డి జిల్లాలకు వర్ష సూచనతో ఎల్లో అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ. రేపు అదిలాబాద్ కొమరం భీమ్ ఆసిఫాబాద్ మంచిర్యాల్ నిర్మల్ నిజామాబాద్ జగిత్యాల కరీంనగర్ పెద్దపల్లి జయశంకర్ భూపాలపల్లి ములుగు మెదక్ కామారెడ్డి జిల్లాలో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉండడంతో ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## చంద్రబాబు దారి అడ్డదారి: సీఎం జగన్



ప్రకాశం జిల్లా: చంద్రబాబు.. నిమ్మగడ్డ రమేష్‌తో ఈసీకి ఫిర్యాదు చేయించి పెన్షన్లను అడ్డుకున్నారని కొనకనమిట్ల సభ వేదికగా 'ఎల్లో బ్యాచ్' కుట్రలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు దారి అడ్డదారి.. పేదల భవిష్యత్‌ను అడ్డుకునేందుకు మూడు పార్టీలు కలిసి వస్తున్నాయి. ప్రజల ఎజెండాతో మనం.. జెండాలు కట్టి వాళ్లు.. జగన్‌కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. ప్రజలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు" అంటూ సీఎం జగన్ దుయ్యబట్టారు. "వెన్నుపోట్లు, దగా, మోసం, అబద్ధాలు, కుట్రలు చంద్రబాబు మార్క్ రాజకీయం. ఇంటింటికి అందుతున్న సంక్షేమాన్ని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమా?. మన అడుగులు ముందుకా.. వెనక్కా అని తేల్చే ఎన్నికలివి. చంద్రబాబుకు ఓటేస్తే జగన్ తెచ్చిన పథకాలకు ముగింపే. చంద్రబాబు ఆలోచనలు ఎప్పుడూ పాతాళంలో ఉంటాయి" అని సీఎం జగన్ ధ్వజమెత్తారు. "56 నెలలుగా అందుకున్న పెన్షన్లను అర్ధాంతరంగా నిలిపివేయించాడు. ఆదివారమైనా, సెలవురోజైనా వాలంటీర్లు ఇంటికొచ్చి పింఛన్లు ఇచ్చేవారు. మండే ఎండలో పేదలను నడిరోడ్డుపై నిలబెట్టాడు. అవ్వాతాతలను చంపుతున్న నరహంతకుడు చంద్రబాబు. వాలంటీర్ వ్యవస్థ చంద్రబాబు గుండెల్లో రైళ్లు పెరిగెత్తించింది. అందుకే వాలంటీర్లు లేకుండా చంద్రబాబు కుట్ర. తన రాజకీయం కోసం పేదల్ని చంపే చంద్రబాబు శాడిస్ట్ కాక ఇంకేంటి?. పేదలకు మంచి జరుగుతుంటే చూడలేని వాడే శాడిస్టు" అంటూ చంద్రబాబుపై సీఎం జగన్ నిప్పులు చెరిగారు.



## శాంతిభద్రతలు లేకుండా చేయడమే 'టీఎంసీ' టార్గెట్: ప్రధాని మోదీ

కలకత్తా: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ)పై ప్రధాని మోదీ ఫైర్ అయ్యారు. తూర్పు మిద్నపూర్‌లో ఎన్ఐఏ అధికారులపై టీఎంసీ కార్యకర్తల దాడిని ప్రధాని ఖండించారు. ఆదివారం జల్పాయ్‌గురిలో జరిగిన ప్రచార ర్యాలీలో ప్రధాని మాట్లాడారు.'వారి పార్టీ అవినీతి నేతలను స్వేచ్ఛగా వదిలేయాలని తృణమూల్ భావిస్తోంది. దర్యాప్తు సంస్థలు వస్తే వారిపైనే దాడి చేస్తారు. శాంతిభద్రతలను నాశనం చేయడానికి టీఎంసీ కంకణం కట్టుకుంది. వారికి రాజ్యాంగంతో పని లేదు' అని విమర్శలు గుప్పించారు. తూర్పు మిద్నపూర్‌లో ఎన్ఐఏ అధికారులపై దాడులు జరిగిన మరునాడే ప్రధాని స్పందించడం చర్చనీయంశమైంది.కాగా, ఇది ఎన్ఐఏ అధికారులపై జరిగిన దాడి కాదని వాళ్లు తూర్పు మిద్నపూర్‌లోని భూపతినగర్ గ్రామ వాసులపై చేసిన దాడి అని టీఎంసీ చీఫ్, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అంటున్నారు.

# జన జాతర బహిరంగ సభలు మాకొద్దు ఇచ్చిన హామీలను నెరవేర్చండి

## జనసేన పార్టీ మండల అధ్యక్షులు కురుపాటి శ్రీను



జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 07 కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేస్తానని మాయ మాటలు చెప్పి బహిరంగ సభలు పెట్టి ప్రజాధనాన్ని వృధా చేస్తు ప్రజలను మోసం చేస్తున్నారు రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరి ధాన్యం పంటకు 500 బోనస్, వ్యవసాయ కూలీలకు 12000 ఎండిన పంటకు ఎకరానికి 25000 రూపాయలు మరియు కౌలు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రాజెక్టులో నీళ్లు ఉన్న రైతుల పంటలకు నీళ్లు ఇవ్వకుండా వివిధ పథకాలు అమలు చేయకుండా బహిరంగ సభలు పెట్టడం ఎంతవరకు న్యాయమని ప్రజలను మోసం చేయకుండా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బహిరంగ సభలు మాకు వద్దు ప్రజలకు న్యాయమే కావాలని జనసేన పార్టీ నాంపల్లి మండల అధ్యక్షులు కురుపాటి శ్రీను ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు



## అక్రమ లేఅవుట్లు, అక్రమ నిర్మాణాలకు అడ్డ రాఘవపూర్ అడ్డుకునే అధికారులు ఎవరు ?

జనసముద్రం : ఏప్రిల్ 7 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో రాజీవ్ ప్రధాన రహదారి నుండి తక్కువ దూరంలో రాఘవపూర్ గ్రామానికి గోదాములకు వెళ్లే మార్గం కుడి ప్రక్కన విచ్చలవిడిగా అక్రమ లేఔట్ లు వెలుస్తున్నాయి. ఇట్టి అక్రమ లేఔట్లకు ఎలాంటి డిటిసిపి , టిఎస్ఎ అనుమతులు లేవని గ్రామ ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి. పెద్దపల్లి నుండి మంథని వైపుగా రాజీవ్ ప్రధాన రహదారి రాఘవపూర్ మీదుగా రాఘవపూర్ గ్రామపంచాయతీ పరిధిలో రాజీవ్ రహదారి ప్రక్కన రెండు వైపులా అక్రమ నిర్మాణాలు కూడా జరుగుతున్నాయని అయినప్పటికీ అక్రమ లేఅవుట్ దారులపై , అక్రమ నిర్మాణదారులపై సంబంధిత శాఖ అధికారుల నుండి ఎలాంటి చట్టపరమైన చర్యలు జరగడం లేదని తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని ప్రజలు వాపోతున్నారు.



## ఆర్థిక సాయం చేసిన గజ్జల శివారెడ్డి

జన సముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 07నాంపల్లి మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన బిరుదోజు కమలమ్మ అనే వృద్ధురాలు చనిపోయారు. నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియలు చేయడానికి కూడా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆపద్బాంధవుడు, అడిగిన వారికి కాదనకుండ సహాయం చేసే గజ్జల శివారెడ్డి గారు 10,వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో నాంపల్లి పట్టణ శాఖ గ్రామ శాఖ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య గౌడ్ గాదపాక రమేష్ ఎదూల రాములు పూల చిన వెంకటయ్య గదేపక యాదయ్య బుషిపక శంకర్ యాదయ్య (చత్రపతి) నాంపల్లి సతీష్ కోరే శివ బిరుదోజు యాదమ్మ బిర్దోజు సుదర్శన చారి తదితరులు పాల్గొన్నారు



## దేశ ప్రజల సమగ్రత కోసం కాంగ్రెస్ పార్టీ రావాలి

### కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలి

### టిఎంఆర్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపల్లి ఉదయ్ కుమార్

దామరచర్ల మండలం.ఏప్రిల్ 7.(జనసముద్రం న్యూస్):దేశంలో ప్రజాస్వామ్య బద్ధంగా అందరికీ సమానంగా పథకాలను ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో న్యాయపత్రం కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ విడుదల చేశారని టిఎంఆర్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపల్లి ఉదయ్ కుమార్,టిఎంఆర్ పిఎస్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు పోకల రవి అన్నారు.బిజెపి,బిఆర్ఎస్ పార్టీలను ఉద్దేశించి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో టిఎంఆర్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపల్లి ఉదయ్ కుమార్,టిఎంఆర్ పిఎస్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు పోకల రవి పాల్గొన్నారు.ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సంక్షేమం మరిచి దేశ సంపదను కొందరి చేతుల్లో పెట్టి దేశ భహుజనుల అభివృద్ధిని మరిచారని ఇంకా దారిద్ర రేఖకు దిగువకు దిగజార్చారని అన్నారు.బిజెపి మోడీ ప్రభుత్వం అమలు కానీ హామీలు రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి రైతులను మోసం చేసిందన్నారు.కార్మిక రైతుల చట్టాలకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులపై కాల్పులు జరిపిన బిజెపి ప్రభుత్వానికి దళిత బహుజనులు ఓట్లు వేయరని ఉద్ఘాటించారు.గత పది సంవత్సరాలు గా పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బహుజనులను లెక్కచేయకుండా పూర్తిగా పక్కకు నెట్టారని తెలిపారు.రాష్ట్రంలో 6 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చూపి రాష్ట్రాన్ని స్కామ్ ల రాష్ట్రంగా చేసి జైలు జీవితం గడుపుతున్నారని అన్నారు.ఫోన్ ట్యాపరింగ్ చేసిన బిఆర్ఎస్ పార్టీకి దళిత బహుజనులు ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ స్కాములు పూర్తిగా తెలిసిపోయాయని ఇక రాష్ట్రం నుంచి గ్రామస్థాయి వరకు బిఆర్ఎస్ దుకాణాలు మూసుకోవాలని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 17 స్థానాలకు 17 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు పొదిల శ్రీనివాస్,సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు ధీరావత్ మోహన్ నాయక్,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ శివ చరణ్,ఎస్టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నసర్ల అశోక్,రాజేష్,నాగు నాయక్,రామ్ రెడ్డి, రవీందర్, గాంధీ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో డాక్టర్ల ది గురుతరమైన బాధ్యత

జనసముద్రం న్యూస్, కోహెడ, ఏప్రిల్ 7 : (కోహెడ ప్రసాదరావు)సమాజంలో డాక్టర్లు గురుతరమైన బాధ్యతాయుతమైన కర్తవ్యం నెరవేర్చాల్సిన అవసరం ఉంటుందని ప్రతిమ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ డాక్టర్ అచంతా వివేకానంద్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రతిమ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల లో 2018 -2024 బ్యాచ్ ఎంబిబిఎస్ విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో తొలుత విద్యార్థులు తమ ఐదు సంవత్సరముల విద్యార్జన సమయంలో లోని పలు ఘట్టాలను చిత్రీకరించి వీడియో ద్వారా ప్రదర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను తమ కళాశాలలో వైద్య విద్యలో చేర్పించగా తమ కళాశాలోని ప్రొఫెసర్లు నాణ్యతాయుతమైన విద్యా బోధనతో మంచి తర్ఫీద ఇచ్చి ఆడి ముత్యాలు గా తీర్చిదిద్ది మళ్లీ తిరిగి తల్లిదండ్రులకు అప్పగిస్తున్నామని కళాశాల డీన్ వివేకానంద అన్నారు. తల్లిదండ్రులు సహితం పిల్లలను మరింత క్రమశిక్షణతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయించేందుకు ఉత్సాహపరచాలని తద్వారా భవిష్యత్తులో మంచి డాక్టర్లుగా వీరి ఎదుగుతారని ఆయన అన్నారు. ప్రస్తుతం వైద్య విద్యార్థులు వైద్యరంగములోనే కాకుండా ఇతర రంగాల్లో సహితం నిష్ణాతులుగా ఎదుగుతున్నారని ఆయన అన్నారు. సివిల్ సర్వీసెస్ గ్రూప్ వన్ సర్వీసుల్లో సహితం పలువులు డాక్టర్లు తమ సత్తా చాటి ఆయా ఉద్యోగాల్లో సమాజ సేవలో ముందున్నారని ఆయన కితాబుని ఇచ్చారు. తబ కళాశాల విద్యార్థులు మంచి డాక్టర్లుగా సమాజంలో సేవలందించడం తమకు గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యార్థులు పేదలకు రోగులకు వైద్య సేవలు




అందించడంలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.మంచి క్రమశిక్షణ తర్ఫీదుతో వైద్యులుగా రాణించాలని కళాశాల ప్రొఫెసర్లు విద్యార్థులకు బోధించారని ఆయన అన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్ల ప్రధాన ఉత్సవం సందర్భంగా తమ బంధుమిత్రులతో ఉల్లాసంగా గడిపారు. ఇంకా ఈ సమావేశంలోప్రతిమ కళాశాల డీన్ డాక్టర్ అచంతా వివేకానంద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జాన్ ఇస్రాల్, డాక్టర్ రవీందర్ రావు డాక్టర్ జగన్మోహన్రావు డాక్టర్ టి కె నాయుడు డాక్టర్ సీఎన్ ప్రసాద్ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు బంధువులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు కార్యాలయంలో ముఖ్య సమావేశం

## సిపిఐ పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుంది: నాంపల్లి సిపిఐ మండల కార్యదర్శి రమేష్



జన సముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 7నాంపల్లి మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాంపల్లి మండల కార్యదర్శి సూదనబోయిన రమేష్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కొరకు పని చేయాల్సిన కార్యకర్తలు, ప్రలోభాలకు లోబడి సొంత అవసరాల కోసం పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని హెచ్చరించారు.పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ తన సొంత అవసరాలకు పార్టీ పేరును ఉపయోగిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని మండల శాఖకు తెలియజేయడంతో ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో నాంపల్లి సిపిఐ మండల పార్టీ కార్యవర్గ సభ్యులతో చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేసి చిట్టెంపహాడ్ గ్రామానికి చెందిన గిరి స్వామి అనే వ్యక్తిని సిపిఐ పార్టీ కార్యవర్గ బాధ్యతల నుండి తొలగించడం జరిగిందని సిపిఐ నాంపల్లి మండల పార్టీ కార్యదర్శి సుధనబోయిన రమేష్ మీడియా ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేద ప్రజల కొరకు రైతుల కొరకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. అంజచారి, సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శులు ఉరుపాక వెంకటయ్య, నేతాల రాజు, కార్యవర్గ సభ్యులు జనం పాట జగన్, కోరే సత్తయ్య, దండిగా వెంకటయ్య, సైదమ్మ,తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## మహాత్మజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కరపత్రాల ఆవిష్కరణ

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.07,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి లోని జ్యోతిరావు పూలే చౌరస్తాలో మహాత్మజ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మెన్ మాయ దశరథ హాజరై కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## భువనగిరిలో జిల్లా రచయితల సంఘం ఉగాది పురస్కారాల కవి సమ్మేళనం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపాలిటీ రాయగిరిలో జిల్లా రచయితల సంఘం ఉగాది పురస్కారాల కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ పుస్తకాల ఆవిష్కరణ గావించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్య కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీత డాక్టర్ ఎం.గోపి హాజరయ్యారు.వారిని శాలువాతో ఘనంగా సన్మానించి ఆహ్వానించారు.



## నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి కంకణాల ప్రవీణారెడ్డి నల్గొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్

చింతపల్లి జెడ్పిటిసి ఏప్రిల్ 07 జనసముద్రం న్యూస్ చింతపల్లి మండలం వేసవికాలంలో ఉష్ణోగ్రతల పెరుగుతున్న సమయంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్మన్ బండా నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వ సభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామానికి,అవాసానికి మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలి అని అధికారులకు ఆమె సూచించారు.గ్రామాలలో తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు.

## ఓబిలి బసువు గారి రోసి రెడ్డి ధర్మపత్ని చంగమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా గొప్ప అన్నదానం



ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 07ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పున్నాటివారిపల్లె గ్రామంకీర్తిశేషులు ఓబిలి బసువు గారి రోసి రెడ్డిగారి ధర్మపత్ని ఓబిలి బసువు గారి చంగమ్మ జ్ఞాపకార్థంప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు ఓబిలి బసవు గారి సుబ్బారెడ్డి కోడలు విజయమ్మ, మనవళ్లు ఓబిలి బసువుగారి శివారెడ్డి, శంకర్ రెడ్డి, కుమార్తె చొప్పా .వెంకటమ్మ మనవరాలు నల్లమారు శంకరమ్మ నల్లమారు దిలీప్ రెడ్డి జెట్టివారిపల్లి వాస్తవ్యులు వీరందరూ కలసికట్టుగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి 07/04/2024 ఆదివారం దివ్యాంగులకు వృద్ధులకు బాల బాలికలకు బాటసారులకు గొప్ప సేవ గుణముతో మానవసేవే మాధవసేవ మానవత్వం మన అందరిదీ అను నినాదం పైన గొప్ప అన్నదానం ఏర్పాటు చేశారు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషముల నుండి ప్రారంభమైన మూడు గంటల వరకు గొప్ప అన్నదాన కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా అన్ని కులాల వారు అన్ని మతాలవారు అన్ని వర్గాల వారు ఆకలి తీర్చుకును గొప్ప అవకాశాన్ని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమ బృందం ద్వారా కీర్తిశేషులు పెద్దలు ఓబిలి బసువు గారి రోసి రెడ్డి ధర్మపత్ని చెంగమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా గొప్ప అన్నదానం ఏర్పాటు చేశారు ఓబిలి బసవు గారి కుటుంబానికి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఆకలి తీర్చున వారందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు




## సీపిఐ పార్టీ ఆఫీసులో జరిగిన నియోజక కార్యవర్గ మరియు కౌన్సిల్ సమావేశం



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 7, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. పట్టణంలోని సీపిఐ పార్టీ ఆఫీసులో నియోజక కార్యవర్గ మరియు కౌన్సిల్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరు ఇండియా కూటమి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే కేంద్రం లో అధికారం లో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని, రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఓడించి ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. మాచర్ల నియోజకవర్గంలో నీటి సమస్య ప్రధాన సమస్య అన్నారు . సమస్య పరిష్కారానికి అధికార వైసీపీ నాయకులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. నాలుగు సార్లు ఎంఎల్ఏ గెలిచిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు . అందుకే ఈ వేసవిలో నీటి సమస్య ఏర్పడిందని చెప్పారు. వంటగ్యాస్ ధరలను , పెట్రోల్ డీజిల్ ధరలను విపరీతంగా పెంచి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చిన ఈ నరేంద్రమోడీ నాయకత్వం లోని ఎన్డీయే ప్రభుత్వం మనకు అవసరమా అన్నారు . విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటు పరం చేయాలని చూసిన ప్రభుత్వం మనకు అవసరం లేదన్నారు . ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి పల్నాటి ప్రజల చిరకాల కోరిక వరికెపూడిశెల ప్రాజెక్ట్ ని పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వం అన్నారు. అందుకే కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ లాంటి 28పార్టీల కలయిక తో కూడిన ఇండియా కూటమి ని గెలిపించాలని కోరారు. అగ్రిగోల్డ్ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపిఐ నాయకులు మారుతి వరప్రసాద్ , మిద్దెపోగు బాబూరావు , శ్రీనివాస్ రెడ్డి , నరమాల చంద్రయ్య పాల్గొన్నారు .

# ప్రజాపాలన కాదు...ప్రతీకార పాలన

## డా.ఆర్. ఎస్.ప్రవీణ్ కుమార్

## కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారు

## బోయినపల్లి వినోద్ కుమార్






కరీంనగర్ టౌన్(జనసముద్రం న్యూస్):రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన పేరుతో ప్రతీకార పాలన సాగిస్తున్నారని భారత రాష్ట్ర సమితి నాగర్ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా ఆదివారం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన పార్టీ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తుక్కుగూడ వేదికగా ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి,ప్రజలను మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా గారడీల పాలన సాగిస్తున్నారని విమర్శించారు.కరీంనగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో భారాస నేతలపై పోలీసులపై అక్రమ కేసులు పెట్టి, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు, కార్యకర్తలు అక్రమ కేసులకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని దోపిడీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు.రాబోయే పార్లమెంటు ఎన్నికలు వంద రోజుల అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వం,పదేళ్ల నిజమైన పాలన అందించిన భారాసల మధ్య జరుగుతున్నాయన్నారు.రాష్ట్రం కరువు ఏర్పడి పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాల ల పేరుతో గత ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్రలు చేస్తుంది తప్ప, ప్రజల సమస్యలు పరిష్కరించడంలేదని విమర్శించారు. మళ్లీ కేంద్రంలో మూడోసారి భాజపా అధికారంలోకి వస్తే, రాజ్యాంగాన్ని రద్దు చేసి,మనుస్మృతి ఆధారంగా అలహాబాద్ లో కొంతమంది హిందుత్వవాదులు రాసిన హిందుత్వ రాజ్యాంగాన్ని అమలు చేస్తారని తెలిపారు. రాజ్యాంగం రద్దయితే హక్కులు కొలోతామని అన్నారు. రాజ్యాన్ని రక్షించుకునేందుకు పార్లమెంట్ ఎన్నికల్లో భారాసను గెలిపించాలన్నారు. జెండా మారినా అజెండా పేద ప్రజల పక్షమేనమి తెలిపారు. మసీదులు తవ్వే నాయకులు కావాలో, ప్రజా సమస్యలపై పార్లమెంటులో గళమెత్తే నాయకులను గెలిపించాలో ఓటర్లు తేల్చుకోవాలన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లడుతూ....తెలంగాణ రాష్ట్ర సాధనలో, సాధించిన తెలంగాణను 10 ఏళ్లు పాలించి అభివృద్ధిలో దేశంలో అగ్రగామిగా నిలిపిన భారాస అధినేత కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు మళ్లీ కోరుకంటున్నారని కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. గత పదేళ్లు 24 గంటల విద్యుత్ ను అందించిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. ఆంధ్రా పాలనలో కరువుతో అల్లాడిన తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు కట్టి కోటి ఎకరాలకు సాగునీరు అందించిన పార్టీ భారాసదని అన్నారు. దేశంలో దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకుల్లో ఎలాంటి పూచీకత్తు లేకుండా దళిత బంధును ప్రవేశ పెట్టి దళితులకు రు.10లక్షలు ఆర్థిక సాయం చేసిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. భారాసతోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతది తప్ప, కాంగ్రెస్ పార్టీకి సాధ్యం కాదన్నారు.ఈ ఎన్నికల సన్నాహక సమావేశంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, సీనియర్ నాయకులు తుల ఉమ, గెల్లు శ్రీనివాస్ యాదవ్ పలువురు జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మేము " సై " అంటున్న రైల్వే కోడూర్ నియోజకవర్గం... ముక్కా వారి నాయకత్వం కోసం

## రైల్వే కోడూరు నియోజకవర్గంలో... పంచాయతీల వారిగా ఉన్న ఒటర్ లందరూ ముక్కవారిపల్లి బాట పట్టారు.

## ఆదరణ, అభిమానము, ఆప్యాయతల.. కోసం పుట్టిందే "ముక్క రూపానంద రెడ్డి... సతీమణి అన్నపూర్ణాదేవి ముక్కా వరలక్ష్మి వారి ఇల్లు"

## నియోజకవర్గం యూత్ కి "జేమ్స్ బాండ్" ముక్కసాయి వికాస్ రెడ్డి













అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్:- ఏప్రిల్ 7అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబుళవారిపల్లి మండలం, వై కోట గ్రామ టీం జనసేన యువత రైల్వే కోడూరు ఉమ్మడి అభ్యర్థి అయిన అరవ శ్రీధర్ ని మరియు ముక్కా సాయి వికాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలియజేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, రైల్వే కోడూరు ఐటీ కోఆర్డినేటర్ మరియు టీం జనసేన వై కోట నాయకులు కొండేటి మనోజ్ కుమార్, చిన్న ఎల్లయ్య, అంకిపల్లి హరికృష్ణ, భాస్కర్, నర్సింహా, శ్రీను, మహేష్, నాగార్జున మరియు తదితరులు పాల్గొన్నారురైల్వే కోడూరు మండలం, ఓబనపల్లి పంచాయితీ లోని టిడిపి యువత , ముక్కా సాయి వికాస్ రెడ్డిని కలిసి వారి మద్దతు తెలియజేసి సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో,గడికోట మోహన్ సాయి, పోలిన గణేష్, బాలు నాగేంద్ర, గడికోట రమేష్, కస్తూరి గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు ఇదే విధంగా పెనగలూరు మండలం, చిట్వేల్ మండలం, పుల్లంపేట మండలం, ఓబులవారిపల్లి మండలం, రైల్వే కోడూరు మండలం లో ఉన్న వాటర్ లో రోజుకు వందల సంఖ్యలో ప్రజలు వచ్చిపోతూ ఉన్నారు ముక్క రూపానంద రెడ్డి రాజకీయం చాప క్రింద నీరులా నియోజకవర్గంలో అన్ని మండలాలకు అన్ని పంచాయతీలుకి అన్ని గ్రామాల్లోకి సెల్ టవర్ లో వైఫై లాగా వెళ్ళిపోతుంది అంటూ ముక్కావారిపల్లి కు వచ్చిన అభిమానులు విశ్లేషకులు ఓటర్లు చెప్పుకొచ్చారు.

# సాతానిగూడెం లో నాసిరకంగా సిసి రోడ్ల నిర్మాణం

## కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతున్నపిఆర్ అధికారులు

## సీసీ రోడ్డు నిర్మించిన తెల్లారే పగుళ్లు...


## వాగుల్లో ఇసుక, డస్ట్ తో నిర్మాణం ఆందోళన చెందుతున్న ప్రజలు



కామేపల్లి జనసముద్రం ఏప్రిల్ 7 మండలంలోని సాతానిగూడెం గ్రామంలో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణం నాణ్యత లేకుండా నాసిరకంగా కొనసాగుతుంది. పిఆర్ అధికారులు పర్యవేక్షణ చేయకుండా కాంట్రాక్టరుకు వత్తాసు పలకడంతో పది కాలాలపాటు మన్నికగా ఉండాల్సిన సిసి రోడ్లు నిర్మించిన తెల్లారే పగుళ్లు వస్తున్నాయి. ఈ రోడ్ల నిర్మాణంలో స్థానిక వాగుల వద్ద దొరికే ఇసుక , డస్ట్ తీసుకొచ్చి విపరీతంగా వాడుతున్నారని స్థానిక ప్రజలు తెలిపారు. పి ఆర్ ఏ ఈ అందుబాటులో ఉండటం లేదని దీంతో కాంటాక్ట్ ఆడిందట పాడింది పాటగా రోడ్ల నిర్మాణం కొనసాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పిఆర్ ఉన్నతాధికారులు స్పందించి నాసిరకంగా నిర్మిస్తున్న సదరు కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని అదేవిధంగా కాంట్రాక్టరుకు సహకరిస్తున్న ఏ ఈ పై చర్యలు తీసుకొని ప్రభుత్వాన్ని ప్రభుత్వ ధనాన్ని మార్చకుండా దుర్వినియోగం పరచకుండా చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తి లేకుంటే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు దీనిపై పి ఆర్ ఏ ఈ వాసు ను వివరణ కోరగా తాను సమావేశంలో ఉన్నానని తర్వాత మాట్లాడుతానని అన్నారు. కాంట్రాక్ట్ పని ప్రదేశానికి వెళ్లేవారు ఎవరైనా తనకు ఫోన్ చేసి వెళ్లాలని ఆ సమయానికి తాను ఎక్కడున్న చేరుకుంటానని చెప్పారు. గ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం నిధులు కామేపల్లి మండలంలో 2 కోట్ల 10 సాతానిగూడెం లో నాసిరకంగా సిసి రోడ్ల నిర్మాణం కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతున్నపిఆర్ అధికారులుసీసీ రోడ్డు నిర్మించిన తెల్లారే పగుళ్లు...ఆందోళన చెందుతున్న ప్రజల మండలంలోని సాతానిగూడెం గ్రామంలో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణం నాసిరకంగా కొనసాగుతుందని నాణ్యత కరువైందని గ్రామ ప్రజలు ఆరోపించారు. సాతానిగూడెం గ్రామంలో నిర్మిస్తున్న సిసి రోడ్లను పరిశీలించారు. పి ఆర్ ఏ ఈ సిసి రోడ్ల నిర్మాణం వద్ద ఉండకుండా పర్యవేక్షణ చేయకుండా కాంట్రాక్టర్లకు సహకరిస్తున్నారని పదికాలాలపాటు మన్నికగా ఉండాల్సిన సిసి రోడ్ల నిర్మాణంలో స్థానిక వాగుల వద్ద ఉన్న ఇసుక మరియు డస్ట్ తీసుకొచ్చి సీసీ రోడ్ల లో వాడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా పి ఆర్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేకుంటే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. అంతేకాకుండా మండలంలో వివిధ శాఖల ద్వారా వచ్చే నిధులను పీఆర్ శాఖకు మళ్ళించడంతో పి ఆర్ ఏ ఈ తన బినామీలకు వర్క్ లను అప్పగించి నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆరోపిస్తున్నారు.దీనిపై పి ఆర్ ఏ ఈ వాసు ను వివరణ కోరగా తాను మీటింగ్ లో ఉన్నానని చెప్పారు. తర్వాత మాట్లాడతానని వెల్లడించారు. మరల ఆయన మాట్లాడుతూ ఎవరైనా సిసి రోడ్లను పరిశీలించడానికి వస్తే వచ్చేవారు తనకు ముందుగా సమాచారం ఇవ్వాలని తాను కూడా ఆ సమయానికి చేరుకుంటానని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. సాతాను గూడెం సీసీ రోడ్డు నిర్మాణానికి వాడుతున్న వాగుల వద్ద నుండి తీసుకువచ్చిన ఇసుక డస్ట్ దృశ్యం సాతాని గూడెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మించిన తెల్లారే పగళ్ళు వచ్చిన దృశ్యం

# అగ్నిప్రమాదంలో డ్రిప్ వైరు,షర్బత్ పంట,గడ్డివామి దగ్ధం 3లక్షల నష్టం

జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 7 పుల్లల చెరువు.ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి మూడు లక్షల ఆస్తి నష్టం జరిగిన సంఘటన మండలంలోని అక్కపాలెం గ్రామంలో ఆదివారం జరిగింది.అక్కపాలెం గ్రామానికి చెందిన పోసాని.నాగభూషణం,పోసాని నాగరాజు ల సమాచారం మేరకు..ప్రమాదవశాత్తు పొలం లో మంటలు చెలరేగి అందులో చుట్టివున్న రెండు ఏకరాలపెట్టువున్న డ్రిప్ వైరు,రెండు ఎకరాల షర్బత్ పంట తోపాటు డ్రిప్ వైరు,గడ్డివామి పూర్తిగా దగ్ధమయ్యాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.మూడు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు వాపోయారు.ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు నాగభూషణం,నాగరాజు కోరుతున్నారు.





## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.07,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి శ్రీ లక్ష్మినరసింహ స్వామి క్షేత్రానికి భక్తులు పోటెత్తారు.స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.దీంతో ఆలయంలోని పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.కొండ కింద కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించి కొండపైకి చేరుకొని ఇష్టదైవాలను దర్శించుకున్నారు.స్వామివారి దర్శనానికి మూడు గంటలకు పైగా సమయం పడుతుంది.ప్రత్యేక దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది.




## అమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం

## ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి

## చిటికెల లింగ రాజు

జన సముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి తోకల సైదులు (ఏప్రిల్ 7) మునగాల మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన చిటికెల మల్లమ్మ జ్ఞాపకార్థం కుమారుడు లింగరాజు మునగాల మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. మల్లమ్మ మూడో వర్ధంతి సందర్భంగా మునగాల మండల కేంద్రంలో చలివేంద్రాన్ని మరియు ఇందిరా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కుమారుడు లింగరాజు తెలిపారు... అనంతరం లింగ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పేద ప్రజలకు సహాయం చేయాలని సూచించారు.



## కామ్రేడ్ జిల్లేపల్లి తిరపయ్య మృతి బాధాకరం... వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య

జన సముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి.సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ జిల్లేపల్లి తిరపయ్య మృతి బాధాకరం అని వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య అన్నారు.మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ జిల్లేపల్లి తిరపయ్య వయసు 80 గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న తెలవారు జామున నాలుగు గంటల సమయంలో మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు అయన పార్థీవ దేహాన్ని సందర్శించి సిపిఎం పార్టీ జెండా కప్పి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు షాక్ సైదా, మునగాల మాజీ సర్పంచ్ కాసర్ల కోటేశ్వరరావు, తాడ్వాయి మాజీ సర్పంచ్ జిల్లేపల్లి అరుణ ప్రసాద్, సిపిఎం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ కార్యదర్శి జిల్లేపల్లి శ్రీనివాస్, మాతంగి వెంకన్న, పుల్లయ్య, కోట వెంకటేశ్వర్లు, మాజీ వార్డు సభ్యులు కోట మంగయ్య,మచ్చ శంకర్, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు యువకులు తదితరులు పాల్గొన్నారు.




## ఎంసిసి క్రికెట్ యూత్ ముక్కోనపు ఫ్రెండ్లీ టోర్నమెంట్

ఏప్రిల్ 10'వ తేదీ బుధవారం క్రీ.శే. BJ. యాదవ్ జయంతి సందర్భంగా .యాదవ్ ఫ్యామిలీ సహకారంతో ఎంసిసి క్రికెట్ యూత్ 65 మంది సభ్యులకు జెర్సీ స్పాన్సర్ చేయడం జరిగింది. అలాగే ఏప్రిల్ 10'వ తేదీన ఎంసిసి క్రికెట్ యూత్ ముక్కోణపు ఫ్రెండ్లీ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది మ్యాచ్ అనంతరం ఎంసిసి క్రికెట్ గ్రౌండ్లో .యాదవ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా ఎంసిసి యూత్ క్రికెట్ అసోసియేషన్ ఆర్గనైజర్స్ మోర వెంకటరమణ భీనముని భరత్ గోవిందు ప్రసాద్ కొప్పుల శ్రీనివాస్ గోవింద్ శివ ఎండి జాఫర్ ఎల్లంకిచ్చిన రాజు గజ్జల మల్లారెడ్డి తదితరులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతంగా చేయగలరని చెప్పారు

# గుడ్లవల్లేరు మండలంలో కొనసాగుతున్న కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము పర్యటన



## మున్నూరు కాపు కొత్త కార్యవర్గ సభ్యులఎన్నిక సభ్యులకు ఉగాది శుభాకాంక్షలు

జన సముద్రం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 8 మల్లారెడ్డిపేట్ విలేజ్ గంభిరావుపేట్ మండల్ రాజన్న సిరిసిల్ల జిల్లా మల్ల రెడ్డి పేట్ విలేజ్ లో మున్నూరు కాపు ఏ సంఘం సంఘం కొత్త కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది మున్నూరు కాపు సంఘ సభ్యులు వివరాలు ప్రెసిడెంట్ దబడ వెంకటేష్ ప్రెసిడెంట్ భిరనారాయణ క్యాష్ ఇయర్ పొన్నాల సిద్ధిరాములు రైటర్ శాదల రాజు మున్నూరు కాపు %దీ% ఎన్నికైన కార్యవర్గ సభ్యుల పేర్లు ప్రెసిడెంట్ అక్క పెల్లి నాగరాజు వైస్ ప్రెసిడెంట్ కంతం రాజమల్లయ్య క్యాష్ ఇయర్ పత్యం స్వామి రైటర్ జక్కు శ్రీనివాస్ నూతన కార్యవర్గ సభ్యుల వారికి వారి కుటుంబాలకు మున్నూరుకాపు సంఘాల కుల కుటుంబ సభ్యులకు ఉగాది శుభాకాంక్షలు జై మున్నూరు కాపు జై జై మున్నూరు కాపు



## మంట పుట్టిస్తున్న ఎండలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 6, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,మాచర్ల, వెల్దుర్తి.మాచర్ల నియోజకవర్గంలో, వెల్దుర్తి మండలంలో ఉదయం 9గం.ల నుండే సూర్యుడు తన ప్రభావాన్ని చూపిస్తున్నాడు . ఏప్రిల్ నెలలోనే పగటి ఉష్ణోగ్రతలు 41నుండి 42 డిగ్రీల పైనే నమోదు అవుతుంటే ఇక రాబోయే మే నెలలో ఎంత ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయోనని ప్రజలు బెంబేలెత్తుతున్నారు . ఈ ఉష్ణోగ్రతల వల్ల ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. ఈ ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటే ఇంటి నుంచి ѕరావద్దని వాతావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ కాలంలో వదులుగా ఉండే దుస్తులు ధరించవలెనని సూచిస్తున్నారు. మంచినీరు ఎక్కువగా తాగాలని తెలుపుతున్నారు.



## నందనం సమీపాన ప్రమాదవశాత్తు గడ్డి ట్రాక్టర్ పల్టీ

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.07,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ నందనం గ్రామ సమీపాన గడ్డివాము డాక్టర్ ప్రమాదవశాత్తు పల్టీ పడింది.భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై వలిగొండ నుండి భువనగిరి వైపు వస్తున్న ఈ ట్రాక్టర్ పల్టీ పడగా ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదని తెలుస్తోంది.పాడి రైతులు గడ్డివాములను తరలించేటప్పుడు జాగ్రత్త వహించాలని పలువురు కోరుతున్నారు.



## విజయ సంకల్ప సమ్మేళనంతో పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలి

### ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

### జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి

దామరచర్ల మండలం.ఏప్రిల్ 7.(జనసముద్రం న్యూస్):ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచ స్థాయిలో దేశానికి గుర్తింపు తీసుకొచ్చారని దేశంలో బిజెపి ప్రభుత్వానికి చెరగని ముద్ర అని జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి,ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు.దామరచర్ల మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో మండల బిజెపి పార్టీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విజయసంకల్ప సమ్మేళన సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి,బిజెపి ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్నారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో ఎన్ డిఏ కూటమి 400 సీట్లు కైవసం చేసుకొని మూడవ సారి అధికారం సాధిస్తుందని అన్నారు.దామరచర్ల,అడవిదేవులపల్లి మండలాల నిరుద్యోగులకు యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.రైతుల పొలాలు ఎండిపోయి అగచాట్లు పడితే ఒక్కరికి గిట్టదని కనీసం త్రాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రానున్న పార్లమెంటు లోక్ సభ ఎన్నికల్లో రెండు మండలాల కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి బిజెపి ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో విజయం సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ సాదినేని శ్రీనివాస్,బంటు సైదులు, పురుషోత్తం, లచ్చి రెడ్డి, జానకిరెడ్డి, నిమ్మల విజయ్ ,మేస్త్రీ,ఈగ సైదారావు, కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.07.మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరిలతో కలిసి గుడ్లవల్లేరు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన రాముఎన్టీఆర్ కాలనీ,జేమ్స్ పేట,మార్కెట్ రోడ్డులలో ఇంటింటికి కార్యక్రమం చేపట్టిన రాము.గ్రామ సెంటర్ వద్ద గజ మాలలతో రాముకు గజమాలతో ఘన స్వాగతం పలికిన కూటమి పార్టీల నాయకులు, ప్రజలు.ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగితెలుసుకుంటూ, సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి వివరిస్తున్న రాము.వీధి వీధినా మహిళా సోదరీమణులు మంగళహారతులతో రాముకు స్వాగతం పలుకగా, పూలమాలలు వేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్న గ్రామస్తులు. దేవాలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించిన రాము.చిన్న పెద్ద అనే తేడా లేకుండా – బాలుడు నుండి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడుతున్న రామువివిధ వర్గాల ప్రజానీకాన్ని ఆత్మీయంగా పలకరిస్తూ, సాగుతున్న రాము పర్యటనలో, ఉత్సాహంగా పాల్గొంటున్న పార్టీ శ్రేణులు. పలుచోట్ల టపాసులు కాలుస్తూ జై చంద్రబాబు, జై జై రాము అంటూ నినాదాలు చేస్తూ సందడి చేస్తున్న యువత.వెనిగండ్ల రాము పాయింట్స్పర్యటనల్లో ప్రజల అభిమానం చూస్తుంటే నా గుండె చలించిపోతుంది. నాకు రాజకీయాల కంటే, గుడివాడ అభివృద్ధి, ప్రజలకు మంచి చేయడానికే ప్రాధాన్యత ఇస్తాను.నన్ను ఆదరించి,అనుమానిస్తున్న గుడివాడ ప్రజల రుణం తీర్చుకునేలా పనిచేస్తాను.యువత భవిష్యత్తుకు నాది గ్యారెంటి,ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బాగా చదివించుకోవాలి. గుడివాడ నియోజకవర్గంలో నిరుద్యోగం అనేది లేకుండా చేస్తానని ప్రజలకు మాట ఇస్తున్నాను. కష్టపడే ప్రతి ఒక్కరికి, ఉపాధి మార్గాలు చూపించే బాధ్యత నాది. పర్యటనల్లో అత్యధిక మంది ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి ఓటమి ప్రభుత్వంలో చర్యలు తీసుకుంటాం.మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు పాయింట్స్ గుడివాడ అభివృద్ధి, రాష్ట్ర భవిష్యత్తుకు ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి రామును, గ్లాసు గుర్తుకు ఓటు వేసి వల్లభనేని బాల సౌరిని గెలిపించాలి. ఒకే వ్యక్తికి ఓటు వేస్తూ 20 ఏళ్లుగా ఎంత నష్టపోయామో మనమందరం చూస్తున్నాం. తన పని అయిపోయింది, ఓడిపోతున్నానని తెలిసి కొడాలి నాని కొత్త ఎత్తుగడలు మొదలు పెడుతున్నాడు.అతను చీప్ ట్రిక్స్ నమ్మే రోజులు ఎప్పుడో పోయాయి, మోసం చేస్తూ ఎల్లకాలం పబ్బం గడుపుకోలేరు.రాము పర్యటనలో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ , బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు,జడ్పీ మాజీ వైస్ చైర్మన్సాయన పుష్పావతి , కొడాలి రామరాజు, జనసేన నాయకులు పేర్ని జగన్,గ్రామ టీడీపీ నాయకులులోకల్ నాయకులు జంగం మోహన్ రావు, పొట్లూరి రవి,వల్లభనేని సుబ్బారావు చౌదరి, పోలవరపు వెంకటరావు,వల్లూరుపల్లి వెంకటేశ్వరరావు,సూరపనేని పరంధానయ్య ,ముద్రాల నరేష్ ,గోవాడ శివ ,తుమ్మపూడి చంద్రశేఖర్ ,పడమట వెంకటేశ్వరరావు, దారా సత్యనారాయణ ,శివాజీ వల్లభనేని రంగబాబు పల్లెం నరసింహారావు,గుడ్లవల్లేటి ప్రసాద్ ,రావూరి రవి,వసుమతి రాంబాబు, ముత్యాల సోమనాద్రి,కంతేటి సువర్ణ,సంధ్యారాణి,గుమ్మడి సతీష్,దేవి శెట్టి రామకృష్ణ ,కోలా రాధాకృష్ణ, దాసరి మల్లీ,చేదుర్తిపాటి రమేష్,రాయల ప్రభాకర్ రావు,మండల టీడీపీ నాయకులు అడుసుమిల్లి చిట్టిబాబు,%ఎ%.శివప్రసాద్ ,బొప్పన్న శివప్రసాద్, చాపారాల బాలాజీ,చాపరాల రాజా,మల్లీబోయిన సుబ్రమణ్యం , సురగాని ప్రసాద్,కాగిత నరేంద్ర,లింగం చిట్టిబాబు,వీరమాచినేని రత్నాకర్,ఈడే మోహన్, పామర్తి కన్య భాస్కరరావు,మేక శ్రీనివాసరావు, అడుసుమిల్లి రాము,బద్రామధుసూదన్ రావు, బుద్రా ప్రసాద్,ఆకుల శివయ్య,దేవిశెట్టి రామకృష్ణ,%వా% ప్రసాద్,సమ్మెట సాంబయ్య,తూము పద్మజ, తెల్లాకుల నాగలక్ష్మి,దివ్య చౌదరి,మన్యం పద్మావతి,ఈడే కృష్ణ,గుత్తికొండ బోస్,దారా సత్యనారాయణ,అందుగుల్ల ఏసుపాదం, మిక్కిలినేని రమేష్,సొంటి కోటయ్య,మద్దికూరి ప్రభాకర్,మన్యం నరసింహారావు,నిమ్మగడ్డ సత్యసాయి,కొసరాజు ఉపేంద్ర,కాగిత హరికృష్ణ,బెజవాడ రాంబాబు, కాసాని శ్రీరామ్,కాజా రవితేజ,చెరుకు మహేష్,మాదాస్ ప్రసాద్,పొట్లూరి స్వరూప్,సురగాని సూరిబాబు,బుద్ర నాగేశ్వరరావు ,వాసే విజయ్ కుమార్,బుద్ర ధనుకోటి, నందమూరి రాజశేఖర్ రావు,బెజవాడ వెంకయ్య,అబ్దుల్ కరీం, నీలకంఠేశ్వరపురం సత్యనారాయణ.జనసేన పార్టీ సూరిశెట్టి రాజబాబు,చందన వెంకట్రావు రాజు ,కొదమల గంగాధర్ ,బుల్ల కింగ్,సాయన శ్రీనివాసరావు, సీతాల ప్రకాష్ కుమార్ ,చలమకుట్టి వెంకటేష్,నల్లమొట్టు సాయి ,చిట్టి. గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లగొండ పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా బరిలో నూనె సురేష్



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:7నల్లగొండ జిల్లా అభివృద్ధి కోసం, ఉచిత విద్య వైద్యం లక్ష్యంగా నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ ఎంపిగా బరిలో ఉంటున్నాను అని విద్యార్థుల రాజకీయ పార్టీ (విఆర్పీ) నల్లగొండ జిల్లా ఇన్చార్జి నూనె సురేష్ అన్నారు. ఈ సందర్భంగా నల్లగొండ ఎంపీ అభ్యర్థి నూనె సురేష్ మాట్లాడుతూ. నల్లగొండ జిల్లాలో సాగు తాగు నీరు కై పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కృషి చేస్తాను అన్నారు.దేవరకోండ, నాగార్జునసాగర్, మునుగోడు,హుజుర్ నగర్ , కోదాడ , సూర్యాపేట ల నుండి కోత్త రైళ్ళు మార్గాలు కోసం కృషి చేస్తానని వారు అన్నారు. దేశంలో పది సంవత్సరాలుగా బిజెపి కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తానన్న హామిని అమలు చేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేయటానికి పూనుకున్నారని వారు అన్నారు.బడా వ్యాపారులకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేయటం జరిగిందని,నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించ కుండా ,ఉన్న ఉద్యోగాలను తీసివేసి దేశంలో నిరుద్యోగులను రోడ్డు పాలు చేసిందన్నారు.ఈ ఎన్నికల్లో బీజేపీ కి నాలుగు వందల ఎంపి సీట్లు గేలిపిస్తే భారత రాజ్యాంగంను మారుస్తామని అంటున్నారు. పాలక ప్రభుత్వాలు అమలు కాని పథకాలను అమలు చేస్తామని అసత్య ప్రచారాలు చేసే వారి వల్ల ప్రజలకు జరిగే మేలు ఏమి లేదని ఆయన అన్నారు. దేశంలో రైతాంగం సమస్యలు పరిష్కారం చేయటంలో పాలకులు విఫలం కావడంతో దేశ రాజధాని ఢిల్లీలో రైతు ఉద్యమాలు జరుగుతున్నాయి అని వారు ప్రశ్నించారు. రైతుల ఆత్మహత్యలు జరగకుండా ఏలా ఆపాలి, ఉపాధి అవకాశాలు ఎలా కల్పించాలి అనే కనీసం జ్ఞానం లేని పార్టీలు ,ఎంత సేపు మేము అధికారంలోకి రావాలి మాకు ఓటు వేయండి అంటూ ప్రజల్ని మోసం చేయటం తప్ప పాలకవర్గ పార్టీల వల్ల ఒరిగేదేమీ లేదని ఎద్దేవా చేశారు. దయచేసి తెలంగాణా ప్రజలు ఈ సారి మార్పు కోసం విద్యార్థుల రాజకీయ పార్టీ ఎంపీ అభ్యర్థులకు మద్దతు నిలిచి ,మీ ఓటు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి నన్ను నల్లగొండ ఎంపీగా పార్లమెంటుకు పంపాలని,దేశ భవిష్యత్తు నేటి విద్యార్థుల చేతిలోనే ఉందనే విషయం మర్చిపోకుండా మీ అమూల్యమైన ఓటును బ్యాటు గుర్తుకు ఓటు వేయాలని ఆయన తెలిపారు.




## జీతం తక్కువగా ఉన్నా.. ఉద్యోగం కోల్పోయినా మీ క్రెడిట్ స్కోర్ తగ్గుతుందా? నిజమెంత?

క్రెడిట్ స్కోర్ అనేది ఒక వ్యక్తి రుణ నిర్వహణ సామర్థ్యానికి సూచిక. ఈ క్రెడిట్ స్కోర్‌ను నాలుగు లేదా ఐదు సంస్థలు అందిస్తాయి. ఈ క్రెడిట్ స్కోర్ ఎవరికైనా ఆర్థిక జీవితంలో చాలా ముఖ్యమైనది. క్రెడిట్ స్కోర్ 300 నుండి 900 వరకు ఉంటుంది. 300 కనిష్ట స్కోరు, 900 గరిష్ట స్కోరు. 650 కంటేక్రెడిట్ స్కోర్ అనేది ఒక వ్యక్తి రుణ నిర్వహణ సామర్థ్యానికి సూచిక. ఈ క్రెడిట్ స్కోర్‌ను నాలుగు లేదా ఐదు సంస్థలు అందిస్తాయి. ఈ క్రెడిట్ స్కోర్ ఎవరికైనా ఆర్థిక జీవితంలో చాలా ముఖ్యమైనది. క్రెడిట్ స్కోర్ 300 నుండి 900 వరకు ఉంటుంది. 300 కనిష్ట స్కోరు, 900 గరిష్ట స్కోరు. 650 కంటే ఎక్కువ స్కోర్ మంచి క్రెడిట్ స్కోర్. బ్యాంకులు మనకు రుణాలు, క్రెడిట్ కార్డులు ఇవ్వడానికి ఈ స్కోర్ ప్రమాణం. 750 కంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ రుణం పొందడం సులభం చేస్తుంది. వడ్డీ రేటు కూడా తక్కువగానే ఉంటుంది. మనం తీసుకున్న రుణాన్ని క్రమశిక్షణతో తిరిగి చెల్లించకపోయినా, గడువు తేదీలోగా క్రెడిట్ కార్డ్ బిల్లులు చెల్లించకపోయినా క్రెడిట్ స్కోర్ తగ్గిపోతుంది. ఇదిలావుంటే.. ఉద్యోగం పోయినా, జీతం తక్కువగా వచ్చినా స్కోరు తగ్గుతుందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, క్రెడిట్ స్కోర్‌కు జీతం, ఉపాధితో సంబంధం లేదు.జీతం కాదు.. ఆర్థిక క్రమశిక్షణ ముఖ్యం మీ జీతం రూ.15,000 లేదా అంతకంటే తక్కువ అయినా, క్రెడిట్ ఏజెన్సీలకు పట్టింపు లేదు.



## మూగబోయిన మగ్గాలు.. ప్రాణాలు కోల్పోతున్న నేతన్నలు.. ఈ సంక్షోభానికి కారణం ఏంటి

సిరిసిల్లలో చేనేత పరిశ్రమ.. ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టడుతుంది. నెల రోజుల వ్యవధిలో ఇద్దరు నేతన్నలు ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పుడు నేతన్న సమస్యలకు.. రాజకీయ రంగు పులుముకుంది. ఇప్పటికే అధికార పార్టీపై విపక్షాలు ఫైర్ అవుతున్నాయి. ఆందోళన కు సిద్ధమవుతున్నాయి.సిరిసిల్లలో చేనేత పరిశ్రమ.. ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టడుతుంది. నెల రోజుల వ్యవధిలో ఇద్దరు నేతన్నలు ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పుడు నేతన్న సమస్యలకు.. రాజకీయ రంగు పులుముకుంది. ఇప్పటికే అధికార పార్టీపై విపక్షాలు ఫైర్ అవుతున్నాయి. ఆందోళన కు సిద్ధమవుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేతన్నలు రోడ్డు ఎక్కుతున్నారు. తమకు ఉపాధి కల్పించాలని వేడుకుంటున్నారు. అయితే.. కొత్త ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇస్తామని హామీ ఇచ్చినా.. ఇంతవరకు ఆడర్ల జాడే లేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 270 కోట్ల బకాయిలను ఇవ్వకుండా పెండింగ్ పెట్టడంతో దాంతో కొత్త పెట్టుబడులకు డబ్బులు లేని పరిస్థితి. దాని ఫలితంగా రూ.30 వేలకుపైగా మర మగ్గాలతో వస్త్ర ఉత్పత్తికి నేలవైన సిరిసిల్లలో మరమగ్గాలు మూగబోయాయి. వస్త్ర పరిశ్రమపైన ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 వేల నేత కార్మికుల కుటుంబాలు ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు.అన్నమో రామచంద్ర అంటూ రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. మొన్నటి వరకు నేత కార్మికులు ఆందోళన బాటలు, రిలే నిరాహార దీక్షలు, వంటా వార్పు కార్యక్రమాలు చేసిన ప్రయోజనం లేకపోయింది. వస్త్ర వ్యాపార సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేతన్నల మహా గర్జన సభకు శంఖారావం పూరించారు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరిట సిరిసిల్లాకు ఏటా రూ.320 కోట్లు వెచ్చించింది. అధికారిక లెక్కల ప్రకారం 2020 నుంచి 2023 వరకు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు టేస్కో ద్వారా గత ప్రభుత్వం రూ.265 కోట్ల బకాయి పడింది. అంతేకాకుండా 2022, 2023 రెండు సంవత్సరాలకు రూ.18 కోట్ల యారన్ సబ్సిడీ కార్మికులకు చెల్లించాల్సి ఉంది. గత ప్రభుత్వం బతుకమ్మ చీరల బకాయిలను చెల్లించకపోవడంతో వస్త్ర ఉత్పత్తికి పెట్టుబడులు లేక మరమగ్గాలను మూసివేసే పరిస్థితి నెలకొంది. జనవరి మాసంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి కురుకుపోయింది. పెండింగ్ బిల్లులతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోవడం నేత కార్మికులు ఆందోళనకు దిగారు.ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలతో పాటు, ప్రభుత్వ అన్ని శాఖల సంబంధించిన ఆర్డర్లు ఇస్తామని హామీ ఇవ్వడంతో సిరిసిల్ల నేత కార్మికులు మురిసిపోయారు. ఈ క్రమంలో స్కూలు యూనిఫామ్?లకు సంబంధించిన 44 లక్షల మీటర్ల ఆర్డర్లను సిరిసిల్ల నేత కార్మికులకు రేవంత్ నయా సర్కార్ అందించింది. అయితే స్కూల్ యూనిఫామ్ ఆర్డర్లు నేత కార్మికులకు కనీసం 15 నుంచి 25 రోజులు మాత్రమే ఉపాధి కల్పించాయి. స్కూల్ యూనిఫామ్ బట్ట తయారీ ముగియడంతో మళ్లీ ఇప్పుడు నేత కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది. దాంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై నేత కార్మికులు పెట్టుకున్న ఆశలు నిరాశ గానే మిగిలిపోయాయి. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం కూడా బతుకమ్మ చీరల ఆర్డర్లను కొనసాగిస్తామని హామీ ఇచ్చింది. గత ప్రభుత్వం జనవరి నుంచి ఫిబ్రవరి నెల ప్రారంభంలోనే బతుకమ్మ చీరల ఆర్డర్లను సిరిసిల్లకు ఇచ్చేది. ఏప్రిల్ నెల ప్రారంభమైన ఇంతవరకు బతుకమ్మ చీరల ఆర్డర్లను జాడలేదు. దాంతో వేలమంది కార్మికులతో కార్మిక సంఘాలు ప్రభుత్వం వస్త్ర పరిశ్రమలు సంక్షోభంలో నుంచి నివారించాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టాయి.గత మూడు నెలలుగా దీక్షలు, ఆందోళన కార్యక్రమాలు ఇలా ఏదో ఒక రూపంలో నేత కార్మికులు తమ నిరసనలు తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని, తాజాగా వస్త్ర వ్యాపార సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నేతన్నల మహా గర్జన సభను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నేత కార్మికులకు చేతినిండా ఉపాధి కల్పించడం. అలాగే పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయడం. అంతేకాకుండా కరెంటు సబ్సిడీ కొనసాగిస్తూ వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్న ముఖ్యమైన ఎజెండాలతో ఈ మహగర్జన సభను నిర్వహించారు. గత ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన రూ. 270 కోట్ల బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలి. ఇప్పటికే సిరిసిల్ల ఇన్చార్జి, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్?లతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో చర్చించామని తెలిపారు. దశల వారీగా బకాయిలు చెల్లిస్తామని మూడు నెలలు గడుస్తున్నా స్పందన లేదు. ఫలితంగా పెట్టుబడులు లేక ఖర్కానాలు మూసివేయవలసిన పరిస్థితి నెలకొంది. దాంతో వేలమంది



## ఉద్యోగ నియామకాల్లో పెరుగుతున్న ప్రాధాన్యం

మహిళలను వంటిట్లోకే పరిమితం చేసే రోజులుపోయాయి. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా ఎదిగేందుకు వారికి సరైన అవకాశాలు కల్పిస్తున్నారు. ఈమేరకు దాదాపు అందరిలోనూ అవగాహన ఏర్పడుతోంది. దేశ జనాభాలో 69.2 కోట్ల మంది మహిళలు కాగా.. అందులో 37 శాతం మంది ఉద్యోగం లేదా ఉపాధి కలిగి ఉన్నారని కెరియర్‌నెట్ అనే టాలెంట్ సొల్యూషన్ల సంస్థ తన నివేదికలో పేర్కొంది. హైదరాబాద్, పుణె, చెన్నై వంటి నగరాలు మహిళా ఉపాధి విషయంలో అగ్రస్థానంలో ఉన్నాయని తెలిపింది. 25,000 ఉద్యోగ నియామకాలను విశ్లేషించిన తర్వాత 'ద స్టేట్ ఆఫ్ ఉమెన్స్ ఎంప్లాయ్‌మెంట్ ఇన్ ఇండియా' పేరిట నివేదిక రూపొందించారు. నివేదికలోని వివరాల ప్రకారం.. 2022తో పోలిస్తే 2023లో ఉద్యోగ నియామకాల్లో మహిళల ప్రాధాన్యం 2-3% పెరిగింది. ముఖ్యంగా జూనియర్ ప్రొఫెషనల్, ఎగ్జిక్యూటివ్ బోర్డుల్లో ఈ మార్పు కనిపించింది. గతేడాది ఉద్యోగాల్లో చేరిన 40శాతం మంది మహిళలు తాజాగా కళాశాలల నుంచి వచ్చినవారే. 0-3 ఏళ్లు, 3-7 ఏళ్ల అనుభవం ఉన్న ఉద్యోగాల్లో మహిళల వాటా 20-25% ఉంది. ఢిల్లీ, ఎన్‌సీఆర్ మినహా దాదాపు అన్ని నగరాల్లో మహిళా నియామకాల నిష్పత్తి పెరిగింది. హైదరాబాద్‌లో అత్యధికంగా 34శాతం నియామక రేటు నమోదు కాగా.. పుణెలో 33 శాతం, చెన్నైలో 29 శాతం ఉంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో 20 శాతం క్షీణత కనిపించింది. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా (బీఎఫ్ఎస్ఐ) రంగంలో మహిళల నియామకాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్(జీసీసీలు), బహుళజాతి కంపెనీ(ఎమ్ఎన్‌సీ)ల ఆఫ్‌షోర్ యూనిట్లలో ఆ ధోరణి కనిపిస్తోంది. పురుషులు, మహిళల మధ్య వేతన అంతరం 2022లో 30 శాతంగా ఉండగా.. గతేడాది 20 శాతానికి తగ్గింది. గత రెండేళ్లుగా మధ్య స్థాయి యాజమాన్య హోదాల్లో మహిళల నియామకంలో ఎటువంటి మార్పు(23%) లేదు. తిరిగి ఉద్యోగాల్లో చేరే సమయంలో మహిళలు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారత అంకురాల్లో మహిళల ప్రాధాన్యం పెరుగుతోందని నివేదిక ద్వారా తెలిసింది.

# టాప్ సంస్థల్లో చదివినా కానరాని ఉద్యోగాలు..

అహర్నిశలు కష్టపడి, పోటీ పరీక్షల్లో నెగ్గి ఐఐటీ, ఐఐఎం, కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో ఎలాగోలా సీటు సంపాదిస్తున్నారు. ఇకేముంది ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీటు వచ్చింది కదా.. కొలువు గ్యారెంటీ అనుకుంటున్నారేమో. కాలం మారింది. కంపెనీల తీరు మారింది. ప్రముఖ సంస్థలు ఉద్యోగార్థుల్లో చూసే క్వాలిటీ మారింది. దాంతో ఎంతపెద్ద విద్యాసంస్థలో టాప్ ర్యాంకుతో డిగ్రీ పూర్తి చేసినా కొన్నిసార్లు కొలువు దొరకని పరిస్థితులు నెలకొంటున్నాయి. దేశవ్యాప్తంగా ఐఐటీ సంస్థల్లో ఐఐటీ-ముంబయికి ఉన్న ప్రాధాన్యం తెలిసిందే కదా. అయితే ఆ సంస్థలోని 36 శాతం గ్రాడ్యుయేట్లు క్యాంపస్ ప్లేస్‌మెంట్‌ల్లో కొలువు సాధించలేక పోయారు. గతంలోనూ ఐఐఎం సంస్థల్లోని విద్యార్థులు కూడా కొలువులు రాక ఇతర మార్గాలను ఎంచుకున్నట్లు నివేదికలు వెల్లడయ్యాయి. దాంతో తాజా పరిస్థితుల నేపథ్యంలో ఎక్కడ చదివామని కాకుండా.. ఏం చదివామనే దానిపై దృష్టిసారించాలని నిపుణులు చెబుతున్నారు. పదేళ్ల క్రితం కంపెనీలు ప్రధానంగా మూలధన పెట్టుబడివైపు ఆసక్తి కనబరిచేవి. నిజానికి ఆ సమయంలో సంస్థలు ఆశించిన మేరకు అభివృద్ధి చెందాయి. ఇటీవల నెలకొన్న అంతర్జాతీయ పరిస్థితులు, భౌగోళిక అనిశ్చితులు, ఖర్చులు తగ్గించుకోవడం, ఉన్నంతలో ఏయే విభాగాల్లో మరింత జాగ్రత్తగా వ్యవహరించవచ్చో తెలుసుకుని చర్యలు తీసుకుంటున్నారు. ఉత్పత్తి ఆధారిత కంపెనీలు ప్రధానంగా మిషనరీ, మార్కెటింగ్ కోసం ఖర్చు చేస్తాయి. అయితే ఐటీ కంపెనీలకు మాత్రం వేతనాల రూపంలో తమ ఉద్యోగులపైనే భారీగా పెట్టుబడి పెడుతాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కాస్ట్‌కటింగ్ పేరిట ఐటీ కంపెనీలు ఉద్యోగాల్లో కోత విధిస్తున్నాయి. దాంతో చాలా మంది టెకీలు ఆందోళన చెందుతున్నారు. కంపెనీలు అత్యవసరమైతే తప్పా





కొత్త నియామకాలు చేపట్టడం లేదు. ఒకవేళ రిక్రూట్‌మెంట్ చేసినా టాప్ ఇన్‌స్టిట్యూట్ల నుంచే కొలువులు భర్తీ చేస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఐఐటీ, ఐఐఎంల్లో చదివినా కంపెనీ అవసరాలకు తగిన నైపుణ్యాలు లేవని సంస్థలు గ్రహిస్తే ఏమాత్రం ఆలోచించకుండా వారిని పక్కనపెట్టేస్తున్నాయి. పైగా ఐఐటీ, ఐఐఎంలో చదివిన వారు అధిక వేతనాలు ఆశిస్తున్నారు. ఇదికూడా ఒకింత ఉద్యోగాలు రాకపోవడానికి కారణం అవుతోంది. దాంతో ప్రముఖ సంస్థల్లో చదివినా ఉద్యోగాలు రాని పరిస్థితులు ఏర్పడుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఐఐటీ ముంబయిలో తాజాగా 2000 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరైతే 712 మందికి ఉద్యోగాలు రాని పరిస్థితి నెలకొంది. డిసెంబర్ 2023లో 85 మంది ఐఐటీ బాంబే విద్యార్థులకు రూ.కోటికి పైగా జీతాలతో ఉద్యోగాలు వచ్చినట్లు ముందుగా ప్రకటించారు. కానీ దాన్ని సవరించి కేవలం 22 మందికే ఈ వేతనం వరిస్తుందని కంపెనీలు చెప్పడం గమనార్హం. ఐఐఎంల్లోనూ అదే తీరు.. ఐఐఎం విద్యార్థులను కంపెనీలు ప్రధానంగా మేనేజ్‌మెంట్ స్థాయిలో ట్రెయినీలుగా నియమించుకుంటాయి. ప్రస్తుత అనిశ్చితుల గరిష్ఠ వేతనాలు కలిగిన టాప్ మేనేజ్‌మెంట్ ఉద్యోగులను తొలగిస్తున్నాయి. దాంతో కొత్త వారికి అవకాశం కల్పించే దిశగా కంపెనీలు ఆలోచించడం లేదనే వాదనలున్నాయి. ఒకవేళ కొన్ని కంపెనీలు తమ అవసరాల కొద్దీ ఉద్యోగాలు కల్పించినా దాదాపు 10-15 శాతం వేతనాలు తగ్గించి ఆఫర్ లేటర్లు విడుదల చేస్తున్నట్లు తెలిసింది. ఐఐఎంలో చదివి కొన్నేళ్లు ఉద్యోగం చేసి కొత్తగా బిజినెస్ ప్రారంభించాలనుకునే వారిపై వెంచర్ క్యాపిటలిస్ట్‌లు ఆసక్తి చూపుతారు. ప్రస్తుత పరిస్థితుల వల్ల ఆ ఊసే లేకుండాపోయిందని నిపుణులు చెబుతున్నారు. కనీసం రిటైల్ కంపెనీలు, స్టార్టప్ కంపెనీల్లో సైతం ఉద్యోగాలు దొరకని పరిస్థితులు నెలకొన్నాయి. భారత్‌లో నిరక్షరాస్యత, అరకొర పారిశ్రామికోత్పత్తి, నాసిరకం నైపుణ్యాలు తదితరాలు నిరుద్యోగానికి కారణాలుగా నిలుస్తున్నాయి. భారత్, చైనా వంటి దేశాలు తమ యువతకు సరైన ఉపాధి కల్పిస్తే ప్రపంచ జీడీపీ ఒక్కపెట్టున విజృంభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు కాలంతో పాటు సాంకేతికతలూ మారుతున్నాయి. వర్చువల్, ఆగ్మెంటెడ్ రియాలిటీలతో వృత్తి శిక్షణ ఇస్తే కొత్త తరం ఉద్యోగాలకు కావాల్సిన సిబ్బంది తయారవుతారు. అధునాతన సాంకేతికతల వినియోగం, ఇంక్యుబేషన్ విధానాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# బట్లర్ శతకమే గెలిచింది

## విరాట్ సెంచరీ వృథా
## రాజస్థాన్‌దే విజయం
## ఆర్సీబీకి మరో ఓటమి

**ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ అజేయంగా దూసుకెళ్తోంది. వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ ఆ జట్టు జయభేరి మోగించింది. శనివారం జరిగిన పోరులో రాజస్తాన్ 6 వికెట్ల తేడాతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరును ఓడించింది. ముందుగా బెంగళూరు 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (72 బంతుల్లో 113 నాటౌట్‌బీ 12 ఫోర్లు, 4 సిక్స్‌లు) ఐపీఎల్‌లో 8వ శతకం సాధించగా, కెప్టెన్ డుప్లెసిస్ (33 బంతుల్లో 44బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు.**





అనంతరం రాజస్తాన్ 19.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 189 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' జోస్ బట్లర్ (58 బంతుల్లో 100 నాటౌట్‌బీ 9 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపు శతకం సాధించగా, కెప్టెన్ సంజూ సామ్సన్ (42 బంతుల్లో 69బీ 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. ఫ్రాంచైజీకి చెందిన 'రాయల్ రాజస్తాన్ ఫౌండేషన్' చేపట్టిన 'పింక్ ప్రామిస్'లో భాగంగా మహిళా సాధికారత ప్రచార కార్యక్రమం కోసం రాజస్తాన్ జట్టు నిలువెల్లా గులాబీ రంగు జెర్సీతో బరిలోకి దిగింది.

### కోహ్లి శతక్కొట్టాడు కానీ...

బెంగళూరుకు ఓపెనర్లు విరాట్ కోహ్లి, డుప్లెసిస్ శుభారంభం ఇచ్చారు. దీంతో పవర్‌ప్లేలో జట్టు 53/0 స్కోరు చేసింది. ఓవర్లు గడుస్తున్న కొద్దీ బ్యాటర్లు పాతుకుపోయినా... పరుగుల వేగం మాత్రం అంతంతమాత్రంగానే సాగింది. కోహ్లి 39 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 12వ ఓవర్లో బెంగళూరు స్కోరు వందకు చేరింది. అప్పటికీ ఓపెనింగ్ జోడీనే అజేయంగా ఉంది. సింహభాగం ఓవర్లు (14) ఇద్దరే ఆడారు. కానీ బ్యాటింగ్‌కు బాగా అనుకూలించిన పిచ్‌పై ధాటిని ప్రదర్శించలేకపోయారు. 14వ ఓవర్లో డుప్లెసిస్ నిష్క్రమించడంతో 125 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. హిట్టర్ మ్యాక్స్‌వెల్ (1), సౌరవ్ చౌహాన్ (9) నిరాశపరిచారు. గ్రీన్ (5 నాటౌట్) వచ్చినా... కోహ్లి 67 బంతుల్లోనే సెంచరీతో అజేయంగా నిలిచినా... డెత్ ఓవర్లలో బెంగళూరు పెద్దగా మెరిపించలేదు. 19వ ఓవర్లో 4 పరుగులు, 20వ ఓవర్లో 14 పరుగులు రావడంతో 200 మార్క్‌కు ఆమడ దూరంలో నిలిచింది.

### బట్లర్, సామ్సన్ ధనాధన్

జైస్వాల్ (0) ఇన్నింగ్స్ రెండో బంతికే డకౌట్ కావడంతో బెంగళూరు శిబిరం సంబరాల్లో మునిగింది. కానీ ఈ ఆనందం ఆవిరయ్యేందుకు ఎంతోసేపు పట్టలేదు. బట్లర్‌కు కెప్టెన్ సంజూ సామ్సన్ జతవడంతో చేజింగ్ చాలా సులువుగా సాగింది. మయాంక్ డాగర్ వేసిన 6వ ఓవర్‌ను పూర్తిగా ఆడిన బట్లర్ 4, 0, 4, 6, 4, 0లతో 20 పరుగులు పిండుకున్నాడు. పవర్‌ప్లేలో రాయల్స్ స్కోరు 54/1 తక్కువే అయినా అక్కడ్నుంచి ఇద్దరు దంచేసే పనిలో పడటంతో బౌండరీలు, సిక్సర్లు క్రమం తప్పకుండా వచ్చేశాయి. బట్లర్ 30 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకోగా... కాసేపటికే సామ్సన్ ఫిఫ్టీ 33 బంతుల్లో పూర్తయింది. ఇద్దరి దూకుడు కొనసాగడంతో బంతులు, పరుగుల మధ్య అంతరం తగ్గిపోయింది. సామ్సన్‌ను ఎట్టకేలకు సిరాజ్ అవుట్ చేయగా... 148 పరుగుల రెండో వికెట్‌కు భాగస్వామ్యం ముగిసింది. తర్వాత పరాగ్ (4), జురెల్ (2) స్వల్ప వ్యవధిలోనే అవుటయ్యారు. కానీ అప్పటికే 18 బంతుల్లో 14 పరుగుల సమీకరణం రాజస్తాన్‌కు విజయాన్ని ఖాయం చేసింది. 6 బంతుల్లో పరుగు అవసరమైన చోట 94 పరుగుల వద్ద ఉన్న బట్లర్ సిక్సర్‌తో సెంచరీని, మ్యాచ్‌ను ఒకేసారి పూర్తి చేశాడు.

### ఢిల్లీ క్యాపిటల్స్‌కు
## భారీ షాక్.. విధ్వంసకర ఆటగాడికి గాయం

ఐపీఎల్-2024లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ తమ తదుపరి మ్యాచ్‌లో ఏప్రిల్ 7 వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు ఢిల్లీ క్యాపిటల్స్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆటగాడు మిచెల్ మార్ష్ గాయం కారణంగా ముంబైతో మ్యాచ్‌కు దూరం కానున్నాడు. ఈ విషయాన్ని ఢిల్లీ ఫ్రాంచైజీ క్రికెట్ డైరెక్టర్ సౌరవ్ గంగూలీ ధృవీకరించాడు. అయితే మార్ష్‌కు ఎటువంటి గాయమైందో, కోలుకోవడానికి ఎంత సమయం పడుతుందన్న విషయాన్ని దాదా వెల్లడించలేదు. కాగా ఈ ఏడాది సీజన్‌లో మార్ష్ ఇప్పటివరకు తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. బ్యాటిం గ్‌లో నాలుగు మ్యాచ్‌ల్లో 71 పరుగులు చేసిన మార్ష్.. అటు బౌలింగ్‌లో కేవలం ఒకే ఒక్క వికెట్ పడగొట్టాడు. ఇక అతడి స్థానంలో మరో ఆసీస్ యువ సంచలనం జేక్ ఫ్రేజర్-మెక్‌గర్క్ ఐపీఎల్ అరంగేట్రం చేసే ఛాన్స్ ఉంది. మరోవైపు కుల్దీప్ యాదవ్ కూడా ముంబైతో మ్యాచ్‌కు దూరం కానున్నట్లు తెలుస్తోంది. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న కుల్దీప్ కోలుకోవడానికి మరి కొంత సమయం పట్టనున్నట్లు తెలుస్తోంది. కాగా ఇప్పటివరకు ఈ ఏడాది సీజన్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడిన ఢిల్లీ కేవలం ఒకే ఒక మ్యాచ్‌లో విజయం సాధించింది.

## రోడ్డు ప్రమాదానికి గురైన పాక్ స్టార్ క్రికెటర్లు



స్వదేశంలో వెస్టిండీస్‌తో వైట్ బాల్ సిరీస్‌కు ముందు పాకిస్తాన్ మహిళ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టు మాజీ కెప్టెన్ బిస్మా మరూఫ్, లెగ్ స్పిన్నర్ గులాం ఫాతిమాలు కారు ప్రమాదానికి గురయ్యారు. కరాచీలోని పీసీబీ ట్రైనింగ్ క్యాంప్‌నకు వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో వారిద్దరి స్వల్ప గాయాయ్యాయి. ఈ విషయాన్ని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ధ్రువీకరించింది. ప్రమాదం జరిగిన వెంటనే ఇద్దరికీ ప్రథమ చికిత్స అందించామని, తదుపరి చికిత్స నిమిత్తం వారిని బోర్డు వైద్య బృందం సంరక్షణలో ఉంచామని పీసీబీ ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే ఈ ఘటనపై పూర్తి వివరాలను పీసీబీ వెల్లడించలేదు. కాగా ఏప్రిల్ 18న వెస్టిండీస్‌తో ప్రారంభమయ్యే వన్డే సిరీస్‌కు ఎంపిక చేసిన పాక్ ప్రిలిమనరీ జట్టులో బిస్మా మరూఫ్, గులాం ఫాతిమా భాగంగా ఉన్నారు. ఈ క్రమంలోనే వీరిద్దరూ పీసీబీ ఏర్పాటు చేసిన ట్రైనింగ్ క్యాంప్‌లో చెమటోడ్చుతున్నారు. అయితే సరిగ్గా సిరీస్ ప్రారంభానికి రెండు వారాల ముందు స్టార్ క్రికెటర్లు గాయపడటం నిజంగా పాకిస్తాన్‌కు గట్టి ఎదురు దెబ్బే అనే చెప్పుకోవాలి. ఈ వైట్‌బాల్ సిరీస్‌లలో భాగంగా మూడు వన్డేలు, ఐదు టీ20లు విండీస్‌తో పాక్ ఆడనుంది. మొత్తం ఎనిమిది మ్యాచ్‌లు కరాచీలోని నేషనల్ స్టేడియంలో జరగనున్నాయి.

# పెళ్లి చేసుకుంటా.. కానీ..



బాలీవుడ్ స్టార్ హీరోయిన్, మాజీ విశ్వసుందరి సుస్మితా సేన్ పరిచయం అక్కర్లేని పేరు. గతేడాది తాలి, ఆర్య-3 వెబ్ సిరీస్‌లతో ప్రేక్షకులను అలరించింది. అయితే ఇప్పటి వరకు పెళ్లి చేసుకోని ప్రపంచసుందరి చాలాసార్లు డేటింగ్ రూమర్స్ వినిపించాయి. అంతే కాదు.. ఐపీఎల్ మాజీ ఛైర్మన్‌తో లలిత్ మోదీతో కొంత కాలం సుష్మిత డేటింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. గతేడాది దీపావళి సందర్భంగా సుస్మిత తన మాజీ ప్రియుడు రోహ్మాన్ షాల్‌తో కనిపించింది. 2022లోనే వీరిద్దరికీ బ్రేకప్ అయినప్పటికీ.. చాలా సందర్భాల్లో జంటగా కనిపించారు. దీంతో మరోసారి సుస్మిత సేన్‌పై పెళ్లి వార్తలొచ్చాయి. దీంతో మరోసారి వ్యక్తిగత విషయాలతో వార్తల్లో నిలిచింది. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన ఆమె తన పెళ్లి గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. మీ లైఫ్‌లో బ్రేకప్ అయినప్పుడు ప్రశ్నించగా.. సుస్మిత తనదైన శైలిలో సమాధానాలిచ్చింది. సుస్మిత మాట్లాడుతూ..'నా జీవితం తెరిచిన పుస్తకం లాంటిది. నేను చాలా నిజాయితీగా, నిర్భయంగా జీవిస్తున్నా. గౌరవం అనేది మన జీవితంలో ఒక అంశం మాత్రమే కాదు. అది మీరంటే ఏంటో నిర్ణయిస్తుంది. కాబట్టి మనం తీసుకునే నిర్ణయాలు బాధపెట్టాయా? లేదా ద్రోహం చేశారా? మీరు తప్పు చేశారా? అన్నవి నేను పెద్దగా పట్టించుకోను. జీవితంలో ఎదురయ్యే వాటి నుంచి పాఠాలు నేర్చుకోవడం.. ముందుకు సాగడమేనని' చెప్పుకొచ్చింది. ఒకవేళ మీరు పెళ్లి చేసుకుంటే.. మాజీలతో స్నేహితులుగా ఉండగలరా? అని యాంకర్ ప్రశ్నించారు. దీనిపై సుస్మిత మాట్లాడుతూ..'కచ్చితంగా వారితో ఫ్రెండ్లీగానే ఉంటాను. కానీ కాస్తా కష్టంగానే ఉంటుందని భావిస్తున్నా. చాలా మంది తమ మాజీలతో అలానే ఉంటారు. కానీ ఇక్కడ వారితో లిమిట్స్ ఉంటాయా అనే విషయమైతే తెలియదు. కానీ అది సాధ్యమే. ఇలాంటివీ నేను చూశాను కూడా. ఎందుకంటే ప్రస్తుతం నా జీవితంలో సంతోషంగా ఉన్నా. పెళ్లి చేసుకోవడానికి కావాల్సింది సరైన సమయం, కారణం కాదు. నాకు తగినట్లుదా సరైన వ్యక్తి దొరికితే కచ్చితంగా పెళ్లి చేసుకుంటా' అని తెలిపింది.సుస్మిత సేన్ మొదట బాలీవుడ్ నటుడు రణ్‌దీప్ హుడాతో డేటింగ్‌లో ఉన్నారు. ఆ తర్వాతమోడల్ రోహ్మన్ షాల్‌తో 2018 నుండి 2021 వరకు మూడేళ్ల పాటు ప్రేమాయణం కొనసాగించారు. ఆ తర్వాతవ్యాపారవేత్త, ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోడీతో డేటింగ్ చేస్తున్నట్లు వార్తలొచ్చాయి.



## మళ్ళీ రానున్న లయన్ కింగ్

హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ ఫిల్మ్ 'ది లయన్ కింగ్' (2019) కు ప్రీక్వెల్ రానుంది. 'ముఫాసా: ది లయన్ కింగ్' టైటిల్‌తో రానున్న ఈ ప్రీక్వెల్ ఈ ఏడాది క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుందని సమాచారం. 'ది లయన్ కింగ్' సినిమాకు జోన్ ఫావ్రూ దర్శకత్వం వహించగా, ప్రీక్వెల్‌ను ఆస్కార్ విన్నింగ్ డైరెక్టర్ బార్రీ జెన్కిన్స్ తెరకెక్కిస్తున్నారు. ఇక 'ది లయన్ కింగ్' సినిమాలో ముఫాసా పాత్ర ఓ దశలో చనిపోతుంది. ముఫాసా కొడుకు సింబా, అతని సోదరుడు, శత్రువు స్కార్‌ల దృష్టి కోణంలో ఈ చిత్రకథ సాగుతుంది.కానీ ముఫాసా రాజుగా ఎలా ఎదిగాడు? ఆ సమయంలో అతని సోదరుడు స్కార్ ఎలాంటి పన్నాగాలు పన్నాడు? అనే అంశాల నేపథ్యంలో 'ముఫాసా: ది లయన్ కింగ్' సినిమా కథ ఉంటుందని హాలీవుడ్ టాక్. ఈ సినిమా కొత్త పోస్టర్ విడుదలైంది. 'ది లయన్ కింగ్'కు రచయితగా చేసిన జెఫ్ నాథన్సన్ 'ముఫాసా: ది లయన్ కింగ్'కూ వర్క్ చేస్తున్నారు. ముఫాసా పాత్రకు ఆరోన్ పైర్రీ, స్కార్ పాత్రకు కెల్విన్ హారిసన్ వంటివారు వాయిస్ ఓవర్ ఇవ్వనున్నారని హాలీవుడ్ టాక్.



## మళ్ళీ నా దారి లోకి...




మెగా కోడలు లావణ్య త్రిపాఠి ఇటీవలే వేకేషన్ నుంచి తిరిగొచ్చింది. వరుణ్ తేజ్‌తో పెళ్లి తర్వాత తొలిసారి ట్రిప్‌కు వెళ్లిన లావణ్య ఎప్పటికప్పుడు ఫోటోలు, వీడియోలను అభిమానులతో పంచుకుంది. లావణ్య పెళ్లి తర్వాత ఆమె నటించిన మిస్ ఫర్‌ఫెక్ట్ వెబ్ సిరీస్‌తో ప్రేక్షకులను అలరించింది. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే లావణ్య.. తాజాగా షేర్ చేసిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. జిమ్‌లో తన వర్కవుట్స్‌కు సంబంధించిన వీడియోను లావణ్య ఇన్‌స్టాలో షేర్ చేసింది. అత్యంత కఠినమైన సాధన చేస్తూ కనిపించింది. ఈ వీడియోను చూసిన పలువురు లావణ్య సూపర్బ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. లావణ్య తన ఇన్‌స్టాలో రాస్తూ..'నాలుగు నెలల తర్వాత జిమ్‌కు వచ్చా. మునుపటిలా మళ్లీ సాధన చేయడానికి నాలుగు రోజులు పట్టింది. నేను చేయాల్సింది ఇంకా చాలా ఉంది. ఇప్పుడైతే మొత్తానికి మళ్లీ నా దారిలోకి వచ్చా' అంటూ రాసుకొచ్చింది. కాగా.. దాదాపు ఏడేళ్ల క్రితం లావణ్య త్రిపాఠి, సందీప్ కిషన్, జాకీష్రాఫ్ ప్రధాన పాత్రల్లో 'మాయావన్' చిత్రం 'ప్రాజెక్ట్ రిలీజ్ కానుంది. ఈ సినిమా ఏప్రిల్ 6న థియేటర్లలో సందడి చేయనుంది. 2017లో తమిళంలో విడుదలైన ఏడేళ్ల తర్వాత ఇప్పుడు తెలుగులో విడుదల చేయడం ఏంటి అని సినీ ప్రేక్షకులు ఆశ్చర్యపోతున్నారు.

# శ్రీవల్లి లుక్ అదిరింది



సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'పుష్ప: ది రూల్'. ఈ చిత్రంలో శ్రీవల్లీగా 'రష్మిక మందన్న' నటిస్తున్న విషయం తెలిసిందే. నేడు ఆమె పుట్టినరోజు సందర్భంగా తాజాగా పార్ట్-2 సంబంధించిన లుక్‌ను మేకర్స్ తాజాగా రివీల్ చేశారు. మొదటి భాగంలో చాలా సింపుల్‌గా కనిపించిన శ్రీవల్లీ పార్ట్-2లో మాత్రం చాలా రిచ్‌గా కనిపిస్తోంది. ఒంటి నిండా బంగారు నగలతో మెరిసిపోతుంది. ఇప్పటి వరకు చూసిన శ్రీవల్లీ ఓ లెక్క ఇకనుంచి చూడబోయే శ్రీవల్లీ మరో లెక్క అన్నట్లు ఆ పోస్టర్ ఉంది. రష్మిక పుట్టినరోజు సందర్భంగా తాజాగా విడుదలైన ఈ పోస్టర్ ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతుంది. పార్ట్-1 సమయంలో విడుదల చేసిన లుక్‌తో.. ఇప్పుడు విడుదల చేసిన లుక్‌ను పోలుస్తూ నెటిజన్లు మెచ్చుకుంటున్నారు. రష్మిక మరింత పవర్‌ఫుల్‌గా ఇందులో కనిపించబోతుందని వారు చెప్పుకొస్తున్నారు.మొదటిభాగం చివర్లో పుష్పరాజ్‌కు శ్రీవల్లితో పెళ్లి అయినట్లు చూపిన సంగతి తెలిసిందే.. ఇక రెండో పార్ట్‌లో పుష్పకు భార్యగా ఆమె కనిపించనుంది. ఈ సీక్వెల్‌లో ఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఎర్ర చందనం స్మగ్లింగ్ నేపథ్యంలో సుకుమార్ తెరకెక్కించిన ఈ సినిమా ఆగష్టు 15న విడుదల కానుందని మరోసారి మేకర్స్ ప్రకటించారు.

## వ్యక్తిగత జీవితానికే ప్రాధాన్యత



**వ్యక్తిగత జీవితానికి తాను ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చుకోవాల్సిన తరుణం వచ్చిందన్నట్లుగా మాట్లాడుతున్నారు హీరోయిన్ తాప్సీ. డెన్మార్క్ బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియాస్ బోతో తాప్సీ వివాహం గత నెల 23న ఉదయ్‌పూర్‌లో జరిగిందనే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే తాప్సీ, మథియాస్ తమ పెళ్లి గురించి అధికారికంగా ప్రకటించలేదు. కానీ వధూవరులుగా తాప్సీ, మథియాస్ ఉన్న వీడియోలు వైరల్ అవుతుండటంతో వీరిద్దరికీ వివాహం జరిగిందని స్పష్టమైంది. కాగా పెళ్లి తర్వాత తాప్సీ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు."కొన్నేళ్లు గడిచిన తర్వాత నేను నటించిన సినిమాల జాబితాను ఓ సారి చూసుకున్నప్పుడు ఆ జాబితా నాకు సంతోషాన్నివ్వాలి. ఎందుకుంటే నా జీవితంలోని ఎక్కువ సమయాన్ని సినిమాలకే కేటాయించాను. 24 గంటల్లో నేను పన్నెండు గంటలు పని చేసిన రోజులూ ఉన్నాయి. అయితే ఇకపై నేను నా వృత్తి జీవితంపైకన్నా, వ్యక్తిగత జీవితంపై ఎక్కువ ఫోకస్ పెట్టాలనుకుంటున్నా. అందుకే ఈ సినిమా వదులుకోకూడదు అనిపించేంత మంచి స్క్రిప్ట్ అయితేనే చేయాలనుకుంటున్నాను. కెరీర్‌కి మించిన జీవితం ఒకటి ఉంటుంది. ఆ జీవితాన్ని ఆస్వాదించాలనుకుంటున్నాను. కుటుంబ సభ్యులు, సన్నిహితులు, స్నేహితులతో సమయం గడపాలనుకుంటున్నాను" అని చెప్పుకొచ్చారు తాప్సీ.**